## 18న జిల్లాస్థాయి చెస్ క్రీడా ఎంపికలు

వనపర్తి టౌన్, నవంబర్ 15: వనపర్తి జిల్లాస్థాయి అండర్-14,17 బాల బాలికల చెస్ క్రీడా ఎంపికలు ఈనెల 18న ఉంటుందని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి సురేందర్‌రెడ్డి తెలిపారు. వనపర్తి పట్టణంలోని బాలకిష్టయ్య క్రీడా ప్రాంగణంలో చెస్ ఎంపికలు ఉంటాయని క్రీడాకారులు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి పాల్గొనాల్సి ఉంటుందన్నారు. విద్యార్థులు ఒరిజినల్ బోనఫైడ్ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు జిరాక్స్‌తో ఈనెల 18న ఉదయం 9గంటలకు హాజరుకావాలని క్రీడాకారులు చెస్ కోచ్ శివకుమార్ 9346256641 నెంబర్‌కు సంప్రదించాలని ఆయన సూచించారు.

## రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక



రాష్ట్రస్థాయికి ఎంపికైన గోపాల్‌పేట విద్యార్థులు ప్రశాంత్, ఓంకార్

గోపాల్‌పేట, నవంబర్ 15: ఈనెల 17నుంచి 19వ తేదీ వరకు జోగుళాంబ గద్వాల జిల్లాలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ -14 రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలు జరుగనున్నాయి. ఈ పోటీలకు గోపాల్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రశాంత్, ఓంకార్ ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు సురేందర్ తెలిపారు. రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను బుధవారం పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## ఎంపీడీవో తండా సందర్శన

వనపర్తి రూరల్, నవంబర్ 15: మండలంలోని నాగమ్మతండాలో ఎంపీడీవో సుదర్శన్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా తండాలో నెలకొన్న సమస్యలను పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో సెగ్రిగేషన్ షెడ్లు, నర్సరీలు, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఇంటిపన్ను, దోమల నివారణకు సంబంధించిన చర్యలు, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు వంటి అంశాలపై చర్చించారు. ఆయన వెంట అంగన్‌వాడీ టీచర్, పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

# సజావుగా ఎన్నికల ప్రక్రియ

◆ ఎస్పీ రక్షితా కృష్ణమూర్తి

◆ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన

వనపర్తి టౌన్, నవంబర్ 15: ఈనెల 30న నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా పకడ్బందీగా సాగేందుకు చర్యలు చేపట్టాలని ఎస్పీ రక్షితా కృష్ణమూర్తి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లావ్యాప్తంగా ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఎస్పీ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. అన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయో లేదో చూసుకోవాలని సంబంధిత సీఐ, ఎస్సైలను ఆదేశించారు. ముఖ్యంగా తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలతోపాటు సీసీ కెమెరాలు అమర్చడానికి అనువైన ప్రదేశం, భద్రత వంటి అంశాలను చూసుకోవాలన్నారు. పర్యవేక్షణలో సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఖిల్లాఘణపురం, పెద్దమందడి ఎస్సైలు శ్రీహరి, హరిప్రసాద్, మంజునాథరెడ్డి ఉన్నారు.



కొత్తకోట బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎంకు సూచనలు చేస్తున్న ఎస్పీ రక్షితాకృష్ణమూర్తి



ఖిల్లాఘణపురంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎస్పీ రక్షితా కృష్ణమూర్తి

**కొత్తకోట మండలంలో..**

కొత్తకోట, నవంబర్15: ఎన్నికల నిర్వహణకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ రక్షితా కృష్ణమూర్తి బుధవారం సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మండలంలోని 31 పోలింగ్ కేంద్రాలు గుర్తించగా.. అందులో పట్టణంలో 20 కేంద్రాలున్నాయని, మిగతా 11 మండలంలోని వివిధ గ్రామాల్లో గుర్తించినట్లు ఆమె తెలిపారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ పోలింగ్ ప్రక్రియ సజావుగా పకడ్బందీగా జరిగేందుకు చర్యలు చేపట్టాలని ఆయా పాఠశాల హెచ్‌ఎంలు, ఎస్సైకి సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ఫర్నీచర్ వంటి సౌకర్యాలతోపాటు సీసీ కెమెరాలు అమర్చుటకు అనువైన ప్రదేశాన్ని, భద్రత వంటి అంశాలను సూచించారు. బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల పనులు జరుగుతుండడంతో వాటిని శుభ్రం చేయించాలని హెచ్‌ఎంకు సూచించారు. కార్యక్రమంలో ఎస్సై మంజునాథ్‌రెడ్డి, ఏఎస్సై సాగర్ పాల్గొన్నారు.

**ఏర్పాట్లను సరిచూసుకోవాలి**

ఖిల్లాఘణపురం, నవంబర్ 15: ఎన్నికల నిర్వహణకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాట్లను సరిచూసుకోవాలని ఎస్పీ రక్షితా కృష్ణమూర్తి ఎస్సై శ్రీహరికి ఆదేశించారు. బుధవారం మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఆమె సందర్శించారు. ఈనెల 30న జరిగే వనపర్తి అసెంబ్లీ పోలింగ్ ప్రక్రియ సజావుగా పకడ్బందీగా జరగడానికి చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేదా చూసుకోవాలని సంబంధిత సీఐ, ఎస్సైని ఆదేశించారు. తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ఫర్నీచర్ వంటి సౌకర్యాలతోపాటు సీసీ కెమెరాలు అమర్చడానికి అనువైన ప్రదేశం, దాని భద్రత వంటి అంశాలు చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కొత్తకోట సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై శ్రీహరి, సిబ్బంది పాల్గొన్నారు.


# ప్రజాస్వామ్యబద్ధ ఎన్నికలకు సహకరించాలి

◆ కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

వనపర్తి, నవంబర్ 15: ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం ఐడీవోసీలోని మీడియా సెంటర్‌లో ఎన్నికల నిర్వహణపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ రక్షితా కృష్ణమూర్తి, రిటర్నింగ్ అధికారి తిరుపతిరావుతో కలిసి మాట్లాడారు. జిల్లాలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు. జిల్లాలోఎంసీసీ నిబంధనలు పకడ్బందీగా అమలు చేయడానికి ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలు 24/7 నిరంతరం పర్యటిస్తూ మోడల్ కండక్ట్ నిబంధనలను ఉలంఘించిన వారిపై చర్యలు తీసుకుంటున్నారన్నారు. జిల్లాలో రూ.92,12, 490 సీజ్ చేసినట్లు తెలిపారు. అలాగే 281 మద్యం కేసులు నమోదయ్యాయన్నారు. సీ విజిల్ యాప్ ద్వారా 64 ఫిర్యాదులు,1950 ద్వారా ఒక ఫిర్యాదును పరిష్కరించినట్లు తెలిపారు. వనపర్తిలో 1,35,654 మంది పురుషులు, 1,35,491 మంది మహిళల ఓటర్లు ఉన్నారన్నారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి పోలీస్ యంత్రాంగా కృషి చేస్తుందన్నారు. ఇప్పటి వరకు 1,890 బైండోవర్ కేసులు, ఒకటి పొలిటికల్ వైలేషన్ కేసు నమోదు,13 ఎంసీసీ ఉల్లంఘన, సిల్వర్ 35.3 కేజీలు, 398 చీరలను, రూ.92, 12,490లక్షల డబ్బును సీజ్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో తదితర అధికారులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పరవార్



సామూహిక దీపారాధనలో పాల్గొన్న భక్తులు

## రామాలయంలో కార్తీకమాస పూజలు

నాగర్‌కర్నూల్‌టౌన్, నవంబర్ 15: జిల్లాకేంద్రంలోని రాంనగర్ కాలనీలో సీతారామచంద్ర స్వామి ఆలయంలో కార్తీకమాసం పురస్కరించుకొని ఆకాశ దీనోత్సవం, సామూహిక దీపారాధన కార్యక్రమాలు శాస్త్రోక్తంగా వేద మంత్రోచ్ఛరణల మధ్య ప్రారంభమైనట్లు ఆలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. కార్తీక మాసంలో తప్పనిసరిగ్గా మూడు నియమాలు పాటించాలన్నారు. శివ కేశవులకు అభిషేకం పూజలు చేయాలని, ఆకాశ దీనోత్సవం ఆలయంలో సందర్శించాలని, నదీస్నానం ఒక్కరోజైనా ఆచరించాలని భక్తులకు సూచించారు. కార్యక్రమంలో భక్తులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకుపాత్రులు కావాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

★ I, ZEENATH YASMEEN BEGUM, (Wrong Name), W/o: SHAIK MANSOOR AHMED, R/o 6-3-23/8/H/4, Hanumanpura, Mahabubnagar - 509001, Changed my name in Daughter SSC Memo as YESMEEN BEGUM.
NT-MBNR

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భోజనం+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికే పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**PLOT FOR SALE**

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్వాట్ రెడ్డి. 7780483434.
NT-314453

**Vehicle for Sale**
M/s IndusInd Bank Ltd.
TS 07 FJ7349 MARUTI OMNIE MPI STD BS IV mfg:11/2017. Contact Mobile Number : 9951116179.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.